# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 18 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 280 | పేజీలు 07 | వెల : 6/-


# అతి త్వరలో మావోయిస్టుల అంతం



కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా

**అహ్మదాబాద్ :** నరేంద్ర మోడీ ప్రభుత్వం అతి త్వరలోనే దేశంలో నుంచి మావోయిస్టులను తుదముట్టిస్తుందని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా బుధవారం విస్పష్టంగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదానికి, మావోయిస్టులకు వ్యతిరేకంగా నిరంతరం కార్యక్రమాలు సాగిస్తోందని అమిత్ షా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఛత్తీస్‌గఢ్‌లో 29 మంది మావోయిస్టులను భద్రత బలగాలు కాల్చి చంపిన మరునాడు మంత్రి ఈ ప్రకటన చేశారు. 'మావోయిస్టులపై కార్యక్రమాలు మున్ముందు కొనసాగుతాయని నమ్మకంగా చెప్పగలను. ప్రధాని మోడీ నాయకత్వంలో అతి త్వరలోనే మన దేశంలో నుంచి మావోయిస్టులను నిర్మూలించగలం' అని అమిత్ షా తెలిపారు. మూడు నెలల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 80 మందికి పైగా మావోయిస్టులను అంతం చేసినట్లు, 125 మందికి పైగా అరెస్టు చేసినట్లు, 150 మందికి పైగా లొంగిపోయినట్లు హెూమ్ శాఖ మంత్రి తెలియజేశారు. 2014 నుంచి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అధిక సంఖ్యలో భద్రత బలగాల శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 2019 దరిమిలా అటువంటి 250 శిబిరాల ఏర్పాటు జరిగిందని, భద్రత అంతరం పరిహారం అయిందని అమిత్ షా తెలిపారు.

# నేటి నుంచే నామినేషన్లు



## రాష్ట్రంలో 17లోక్‌సభ స్థానాలు, కంటోన్మెంట్ ఉప ఎన్నికకు నేడు నోటిఫికేషన్ మే 13న పోలింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు గురువారం(ఏప్రిల్ 18) నోటిఫికేషన్ వెలువడనుంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థా నాలతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వెలువడనుంది. లోక్‌సభ ఎన్నికల్లో కీలకమై న గెజిట్ నోటిఫికేషన్ గురువారం ఉదయం విడుదల కానుండగా.. అదే రోజు నుంచే నామినేషన్ల పర్వం కూడా ప్రారంభం కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఈ నెల 25గా నిర్ణయించా రు. ఈ నెల 26న నామినేషన్ల పరిశీలన, 29 ఉపసంహారణ గడువు ఉ ంటుంది. మే 13న పోలింగ్ జరగనుండగా, జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 10 రాష్ట్రాల్లో 96 ఎంపీ స్థానాలకు నాలుగో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. సర్వేలు బంద్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుండడంతో అన్ని రకాల సర్వేలకు ఫుల్‌స్టాప్ పడనుంది. ఏ సంస్థ, ఏ వ్యక్తి.. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సర్వేలు వెల్లడించకూడదు. ప్రీ -పోల్ సర్వే కానీ, ఒపీనియన్ పోల్ సర్వే కానీ, అంశాల వారీ సర్వే కానీ.. ఎలాంటి సర్వే వెల్లడించకూడదు. జూన్ 1న మాత్రం ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించడానికి ఎన్నికల సంఘం అనుమతించింది.

### తెలంగాణ ఎన్నికల షెడ్యూల్..

ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ

ఏప్రిల్ 25 నామినేషన్ల స్వీకరణకు తుది గడువు

ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన..

ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహారణ గడువు..

మే 13న ఎన్నికలు.. జూన్ 4న ఓట్ల లెక్కింపు..

తెలంగాణలో 17 పార్లమెంటు నియోజకవర్గాలు, ఒక అసెంబ్లీ నియోజక వర్గం

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి మే 13న ఉప ఎన్నిక.. జూన్ 4న ఓట్ల లెక్కింపు

# 144,00,00,000 ఇది మన దేశ జనాభా

## 142.5 కోట్ల జనాభాతో రెండవ స్థానంలో చైనా
## మరో 77 ఏళ్లలో రెట్టింపు కానున్న భారత్ జనాభా
## 15 64 ఏళ్ల వారు.. 68శాతం మంది
## తగ్గిన ప్రసూతి మరణాలు.. మెరుగైన వైద్య సేవలు

**న్యూఢిల్లీ :** ప్రపంచం మొత్తం మీద 144.17 కోట్ల జనాభాతో భారత్ మొదటి స్థానంలో ని లిచింది. 142.5 కోట్ల జనాభాతో చైనా రెండో స్థానంలో ఉందని యునైటెట్ నేషన్స్ పా ప్యులేషన్ ఫండ్ (యుఎన్ఎఫ్‌పిఎ) నివేదిక వె ల్లడించింది. 'లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్య హ క్కుల్లో అసమానతల ముగింపు' అన్న శీర్షిక తో ఈ నివేదిక వెలువడింది. 77 ఏళ్లలో భార త దేశ జనాభా రెట్టింపు అయ్యే అవకాశం ఉందని ఈ నివేదిక అంచనా వేసింది. ఈ ని వేదిక ప్రకారం భారత దేశంలో మొత్తం జనా భాలో 24 శాతం మంది 14 ఏళ్ల లోపు వారు కాగా, 17 శాతం మంది 10 నుంచి 19 ఏళ్ల లోపు వారు. 26 శాతం మంది 10 నుంచి 24 ఏళ్ల లోపు వారుండగా, 15 నుంచి 64 ఏళ్ల లోపు వారు 68 శాతం వరకు ఉన్నారు. 65 ఏళ్లు అంతకు మించి వయసున్న వారు 7 శాతం వరకు ఉండగా, పురుషుల ఆయు ర్దాయం 71 ఏళ్లు, మహిళల ఆయుర్దా యం 74 ఏళ్ల వరకు ఉంటోందని ని వేదిక వివరించింది. లైం గి క, పునరుత్పత్తి ఆరో గ్యం లో గత 30 ఏళ్లలో పురో గతి ఉంటున్నప్ప టికీ, ప్రపంచం మొ త్తం మీ ద అట్టడుగు వర్గాల్లో చాలావరకు నిర్లక్షం క నిపిస్తోంది. దేశంలో 2006 23 మధ్య కాలంలో బాల్యవివా హాల రేటు 23 శా తం వరకు ఉం డడం విశేషం. భారత దేశంలో ప్ర సూతి మరణాలు చాలావరకు తగ్గా యి. ప్రపంచం మొత్తం మీద ఈ మ రణాల్లో భారత్‌లో 8 శాతం వరకు ఉంటున్నాయి. ప్రసూతి సేవల్లో నాణ్యత పెరగడమే దీనికి కారణం.



# పునాదులు కూడా ఉండవు

## కాంగ్రెస్‌ను టచ్ చేస్తే బిఆర్ఎస్ పతనం ఖాయం
## కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు జైలుకు వెళ్ళడం ఖాయం
## భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'బిడ్డా.. కెసిఆర్.. నిన్ను.. నీ పార్టీని మూడు నెలల్లో రాజకీయంగా బొంద పె డతాం' అని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మం త్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నల్లగొండలో తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కెసిఆర్.. మా పార్టీని టచ్ చేసి చూడు.. మా పార్టీ వీర సైనికులే నీ పార్టీని పునాదులు లేకుండా చేస్తారు. గుర్తుపెట్టుకో బిడా'..అంటూ హెచ్చరించారు. 'గత కొద్ది రోజులుగా నీ కొడుకు కెటిఆర్ ఇలాంటి మాటలే మాట్లాడుతుంటే.. బచ్చాగాడు.. రాజకీయాలు తెలియవు పోనీలే.. అని ఊరుకుంటున్నాం.. ఇప్పుడు నువ్వు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తానని మాట్లాడడం నీ మూరత్వానికి అద్దం పడుతోంది' అని ధ్వజమెత్తారు. 'మేం తలచుకుంటే బిఆర్ఎస్‌కు చెందిన 30 మంది ఎంఎల్ఎలు కాంగ్రెస్‌లో ఎప్పుడో చేరేవారు' అని వ్యాఖ్యానించారు. పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీకి 13 నుంచి 14 ఎంపి సీట్లు రావడం ఖాయమని, జూన్ 5 తారీఖు నుంచి ప్రభుత్వ పాలనపై దృష్టి పెడతామని ఆయన స్పష్టం చేశారు. 'రేవంత్ రెడ్డి కష్టపడి సిఎం అయ్యారు.. రేవంత్ రెడ్డికి.. నీకు పోలికా' అంటూ ఎద్దేవా చేశారు. 'రేవంత్ రెడ్డికి మొఖం చూపించలేక రెండుసార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగితే ఒక్కసారి కూడా రాలేదు. 'నువ్వు.. నీ కొడుకు, నీ అల్లుడు తీహార్ జైలుకు వెళ్లడం ఖాయం' అన్నారు. కూతురు కవిత అరెస్ట్‌తో కెసిఆర్ మతిభ్రమించి

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
18-04-2024



## అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం .



అధిక సంఖ్యలో హాజరైన గ్రామస్తులు. అన్నదాన కార్యక్రమం.

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

మాక్లూర్ మండల కేంద్రములో శ్రీ రామ నవమిని పూరష్కరించుకొని, బుధవారం, సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కనులవిందుగా, నరసింహ సురేష్ పంతుల చేతుల మీదుగా, మాక్లూర్ విడిసి జరిపించింది. మాక్లూర్ గ్రామస్తులు సీతారాముల ఉత్సవ విగ్రహాలను, హనుమాన్ ఆలయమునుండి వేడుకొలుగా, టపాసులు కాలుస్తూ,డప్పు వాద్యాలతో నూతంగా నిర్మించిన, రామాలాయానికి తీసుకు వచ్చారు.రామాలములో సురేష్ శాస్త్రి శ్రీరాములవారి, విగ్రహ నుదిటిన, సూర్య తిలకం పడేల అద్దముతో చూయించారు.సీతారామ విగ్రహాలకు బాసింగాలు దరింపజేసి, జిలకర బెల్లం తలపై యుంచి, కళ్యాణం జరిపించారు. ఈ సందర్భముగా సురేష్ పంతులు మాట్లాడుతూ, మనుష్యజన్మలో కుమారుడు జన్మిస్తే, తదనంతరం అతను కర్మజరిపిస్తే,ఏడుజన్మలనరకం తప్పి పుణ్యపలం లస్తుందని, అలాగే కూతురు జన్మించినతరువాత, కాన్యదానం జరిపిస్తే అటు ఏడుతరాలు,ఇటు ఏడు తారల పాపం తొలిగి పుణ్యపలం లబించి స్వర్గలోక ప్రాప్తి లభిస్తుందని అన్నారు.అలాగే ఈ సీతారాముల లాళ్యాణం జరిపించినా, తిలకించిన అలాంటి పుణ్యమే లభిస్తుందని, అన్నారు.ఈ కార్యాక్రమములో విడిసి అధ్యక్షులు కమ్మరి నరేందర్ దంపతులు, మాజి సర్పంచ్ బి.అశోక్ రావు,సతీమణి రామ,, నర్సింగ్ రావు దంపతులు గంగాధర్ గౌడ్ దంపతులు పెడ్లి పెద్దలుగా వ్యవారించి కళ్యాణ తంతు జరిపించారు. కళ్యాణ అననంతరం విడిసి ఆధ్వర్యములో అన్నదాన కార్యక్రమం జరిపించారు కార్యక్రమములో విడిసి, రామాలయకమిటి, అధిక సంఖ్యలో మహిళ మణులు.యువతి, యువకులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణము....

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వేడుకలలో పాల్గొన్నారు.ఎడపల్లి మండల కేంద్రలోని సనాతన శ్రీరామమఠంలో, పోచారం, జైతాపూర్,ఏఆర్పీ క్యాంప్ గ్రామాలతో పాటు సారంగపూర్ ఎన్సిఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీ వద్దగల శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణమహొత్సవానికి అవసరమైన పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు సమర్పించుకున్నారు. అర్చకుల వేద మంత్రోచ్ఛరణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీరామునికి, సకల సుగుణాల రాశి అయిన సీతమ్మకు అభిజిత్ లగ్నంలో జరిగిన జగత్ కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ ప్రాంగణాలు మొత్తం శ్రీరామ నామస్మరణతో మార్మోగిపోయాయి.ఆలయ అర్చకులు ఉత్సవ విశిష్టతను మరియు వధూవరుల వంశాల విశిష్టతను వివరిస్తూ శ్రీసీతారాముల ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.చల్లని సీతమ్మకు చక్కని రామయ్యకు చూడ చక్కని జోడి అని సుభాషించారు. వీరి జంట కన్నులకు పంట అని కొనియాడారు. పలు గ్రామాల పెద్దలు సీతమ్మ వారి తరపున ఒక బృందం,రామయ్య తరపున ఒక బృందం కూర్చుని కల్యాణ మహొత్సవ వైభవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్దలు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం రామాలయంలలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించుకుంటామని, గ్రామాల ప్రజలు పాడిపంటలతో చల్లగా ఉండాలని రాములవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటీల వారు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,ఆయా గ్రామాల పెద్దలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆహారం పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–



ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆద్వర్యంలో మంగళవారం మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణ రైల్వే స్టేషన్లో నిరుపేదలకు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు నదిపట రాజు మాట్లాడుతూ,పుట్టినరోజు, పెళ్లిరోజు తదితర కార్యక్రమాలకు ప్రజాసేవ సొసైటీకి సమాచారం అందిస్తే, వారి తరుపున పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు.దేశంలో ఎంతోమంది ఆకలితో అలమటిస్తున్నారని,అటువంటి వారికి అందరం కలిసి, ఆహారం పెట్టి దేశంలో ఒక్క ఆకలి మరణం లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు.ఈసందర్భంగా కార్యక్రమానికి సహకరించిన మహేష్, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎండి జావిద్ పాషా, సుజిత్, చిలుముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాణాకలాన్ గ్రామంలో శ్రీ రాములోరి కళ్యాణం



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

ఎడపల్లి మండలంలోని రాణాకలాన్ గ్రామంలో శ్రీరాములోరి కళ్యాణ మహొత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాణాకలాన్ గ్రామానికి చెందిన రామ భక్తుడు పసుల లింగారెడ్డి సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల తిరుపతిలో ప్రత్యేకంగా తయారు చేయించి తీసుకువచ్చిన విగ్రహాలను రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమంలో అభిషేకం చేయించి నేటి వరకు గ్రామంలోని హనుమాన్ మందిరంలో ఉంచి పూజలు చేయడం జరిగింది. బుధవారం శ్రీరామనవమి సందర్భంగా ఆంజనేయ స్వామి మాల ధరించిన భక్తులు స్వామి వారిని ఊరేగింపుగా గ్రామంలోని రెడ్డి సంఘంలో ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికకు తీసుకువచ్చి, వేద పండితుల వేదమంత్రాలతో, డప్పు చప్పుళ్ల మధ్య, భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా చేపట్టారు. అనంతరం పెద్ద ఎత్తున కళ్యాణం వీక్షించడానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విగ్రహాలను చేయించిన భక్తుడు లింగారెడ్డి ని గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ మండలం ఖండ్గావ్ గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా బుధవారం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయానికి వచ్చిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాబు, నాగనాథ్, సునీల్, దశరథ్, సంతోష్, లక్ష్మణ్, సూర్యకాంత్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న కళాశాలపై చర్యలేవి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–

రాష్ట్రంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కాకముందే కొన్ని ప్రముఖ ఇంటర్మీడియట్ విద్యాసంస్థల పిఆర్వోలు తమ కళాశాలలో అడ్మిషన్ పొందితే డిస్కౌంట్ ఇస్తామని, విద్యార్థులను వారి తల్లిదండ్రులను మభ్యపెడుతూ, అడ్మిషన్లు చేస్తున్నారని, ఈ విషయాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముందస్తు అడ్మిషన్లు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఆదేశాలు జారీ చేసిన,అవేమి పట్టించుకోకుండా అడ్మిషన్లు చేపడుతున్న కళాశాలలపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్నారు. వేసవి తరగతులు సైతం నిర్వహించరాదని రాత్రిఆదేశాలు ఉన్నప్పటికీ, వాటిని సైతం పట్టించుకోకుండా సమ్మర్ క్లాసుల పేరుతో విద్యార్థులకు కళాశాల రప్పించి, రెండో సంవత్సరానికి సంబంధించిన 50శాతం ఫీజు కడితే క్లాసులకు అనుమతి ఇస్తామని, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన విద్యాశాఖ అధికారుల తీరు మారకపోవడం అంటే ప్రైవేట్ కళాశాలతో ఒప్పందమా లేదా రాజకీయ ఒత్తిళ్ల అనే అనుమానం వ్యక్తం చేశారు. అనుమతి లేని కళాశాలల పేరుతో భారీగా ప్రచారం నిర్వహిస్తూ, ఐఐటి, నిట్ కోచింగ్ ల పేరుతో లక్షల రూపాయలు దండుకుంటున్న బోగస్ కళాశాలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి,ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బోర్డు అనుమతి లేకుండా ఎలాంటి ప్రచారాలు నిర్వహించరాదని గత సంవత్సరం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన, జిల్లా అధికారులకు కనిపించడం లేదా అన్నారు.ఇప్పటికైనా ఇటువంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు

## హిందూ వాహిణి ఆధ్వర్యంలో ధ్వజ ఆవిష్కరణ...



టైన్స్ ఆఫ్ వార్త–బోధన్

హిందూవాహిణి బోధన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రాకాసిపేట్ లోని జెండా గల్లీ (9వ వార్డ్) వద్ద కాషాయ ధ్వజ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామ భక్తులకు, ప్రజలకు శ్రీరామ రసం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వక్త దేవోల్ల శంకర్ శ్రీరామచంద్ర ప్రభు యొక్క విశిష్టత ను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిణి పట్టణ సంయోజక్ పులి సాయిలు, హిందూ వాహిణి జెండా గల్లీ సంయోజక్ గంగులు, శ్రీకాంత్, చిన్నా, సురేష్ పటేల్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ రామ నవమి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ మండలం నాగన్ పల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా బుధవారం గ్రామంలోని కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలోని శ్రీ సీతారాములవారిని సుందరంగా అలంకరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి శ్రీ సీతారాముల వారి కళ్యాణం తిలకించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## బాన్సువాడలో క్రికెట్ సమ్మర్ క్యాంప్.....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

చిన్నారులలో క్రికెట్ నైపుణ్యాన్ని పెంపొందించడానికి బాన్సువాడ పట్టణంలో ఈనెల 25వ తేదీ నుండి సమ్మర్ క్రికెట్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు సీనియర్ క్రికెటర్ పంతులు నరేష్ తెలిపారు. ఏడు నుంచి 15 సంవత్సరాల లోపు గల బాలురకు ఈ సమ్మర్ క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్క్ బాల్ గ్రేస్ బాల్ తో మాత్రమే ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించబడుతుందని ,నెట్ ప్రాక్టీస్, మ్యాట్ పై శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఉదయం 5.30 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం నాలుగు నుండి ఆరు గంటల వరకు ఈ క్యాంపు నిర్వహించబడుతుందని తెలిపారు. సొంత క్రికెట్ కిట్, వైట్ డ్రెస్, స్పోర్ట్స్ షూస్ కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు మరిన్ని వివరాలకు 9440095566 నంబర్ కు మెసేజ్ ద్వారా వివరములు కనుక్కోగలరని సూచించారు... ఫిజికల్ ఫిట్నెస్ తో



పాటు బ్యాటింగ్, బౌలింగ్ ఫీల్డింగ్, కీపింగ్ లలో శిక్షణ తో పాటు క్రీడాకారుల మధ్య క్రికెట్ మ్యాచ్ లు కూడా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
18-04-2024


# నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**విలేకరుల సమావేశంలో కలెక్టర్, సీ.పీ వెల్లడి**

**నిబంధనలను తు.చ తప్పక పాటించాలని సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల చేస్తామని, అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతున్న సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్, సీ.పీలు బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వెలువడుతుందని, ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణకు చివరి గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన (కలెక్టర్) ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. సెలవు దినాలు మినహాయించి, మిగతా పని దినాలలో ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంభించాల్సిన విధానాల గురించి కలెక్టర్ వివరిస్తూ, నామినేషన్ ఫారం - 2ఏ ను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుండి ఉచితంగా పొందవచ్చని సూచించారు. నిర్ణీత గడువు లోపు రిటర్నింగ్ అధికారి ఛాంబర్ వద్దకు చేరుకున్న వారి నామినేషన్ ఫారాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థులు రూ. 25 వేలు, ఎస్సీ,ఎస్టీ కేటగిరీలకు చెందిన వారైతే రూ. 12500 లను సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో జమ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ మొత్తాన్ని నగదు రూపేణా, లేదా చలానా రూపంలో చెల్లించవచ్చని, చెక్కులు అంగీకరించబడవని సూచించారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే నియోజకవర్గంలోని ఎవరైనా ఒక ఓటరు నామినేషన్ ను ప్రతిపాదించాలని, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే వారికి, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ఓటర్లు అభ్యర్థి నామినేషన్ ను ప్రతిపాదించాల్సి ఉంటుందని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానం నుండి పోటీ చేసే అభ్యర్థులు వేరే పార్లమెంటు సెగ్మెంట్ కు చెందిన వారైన పక్షంలో తప్పనిసరిగా వారి అసెంబ్లీ సెగ్మెంట్ ఈ.ఆర్.ఓ నుంచి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. రిజిస్టర్డ్, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ ఫారంలోని పార్ట్-3 లో 'సి' కాలం ఎదురుగా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తులలో ఏవైనా మూడు గుర్తులను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేస్తూ వాటి వివరాలు పొందుపర్చాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలని, దీని ద్వారా నే ఎన్నికల వ్యయానికి సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తూ పక్కాగా రికార్డులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు గరిష్టంగా రూ. 95 లక్షల వరకు ఎన్నికలలో ఖర్చు చేయవచ్చని, సంబంధిత బ్యాంకు అకౌంట్ లావాదేవీల ఆధారంగానే అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. రూ. పది వేల వరకు నగదు లావాదేవీలు జరుపవచ్చని, అంతకంటే ఎక్కువ మొత్తంతో కూడిన వాటిని డిజిటల్ చెల్లింపుల (చెక్కు, డీ.డీ, ఆర్.టీ.జీ.ఎస్, నెఫ్ట్) రూపంలో జరపాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థి, లేదా ప్రతిపాదించిన వ్యక్తి స్వయంగా హాజరై నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఈ నెల 25 వ తేదీ లోపు ఆర్.ఓ సమక్షంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో ఎవరైనా అభ్యర్థులు ప్రభుత్వ క్వార్టర్లలో ఉన్నట్లయితే, నీటి బిల్లులు, కరెంటు బిల్లులు వంటివి బకాయిలు లేవని నో డ్యూ సర్టిఫికెట్ జతపర్చాలని సూచించారు. నామినేషన్ సమర్పించే ముందు అన్ని అంశాలను క్షుణ్ణంగా సరి చూసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థులకు సహాయపడేం దుకు ఆర్.ఓ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రస్తుతం 17,01,573 మంది ఓట ర్లు ఉన్నారని, కొత్త ఓటర్ల నమోదు కోసం దాఖలైన దరఖాస్తులను ఈ నెల 25 వరకు పరిశీలించి జాబితాలో అర్హులైన వారి పేర్లను చేర్చడం జరుగుతుందని, దీంతో పోలింగ్ నాటికి ఓటర్ల సంఖ్య మరికొంత పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంతో పాటు పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని, నలుగురి కంటే ఎక్కువ సంఖ్యలో ఒకే చోట గుమిగూడి ఉండకూడదని తెలిపారు. నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతించడం జరుగుతుందని, మిగతా అందరిని కలెక్టరేట్ మెయిన్ గేట్ నుంచి 200 మీటర్ల దూరం వరకే అనుమతి ఉందని స్పష్టం చేశారు. ఎన్నికలను పురస్కరించు కుని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సుమారు 1900 మంది పాత నేరస్థులను బైండోవర్ చేశామని, భద్రతా కారణాలతో బ్యాంకులను మినహాయించి, మిగిలిన వారందరి వద్ద లైసెన్సులు కలిగి ఉన్న ఆయుధాలను డిపాజిట్ చేయించామని వివరించారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా ప్రతి ఒక్కరు ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ పాల్గొన్నారు.




## పెద్దమ్మ ఉత్సవాలు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండల కేంద్రంలో పెద్దమ్మ ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎడ్లబండ్లను అలంకరించారు. వాటిని పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. అనంతరం అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదర్శించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ బిచ్కుంద మండలం నూతన కార్యవర్గం నియామకం



టైమ్స్ ఆఫ్ వార్తు- బిచ్కుంద:

ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ బిచ్కుంద మండల కమిటీని బిచ్కుంద మండల కేంద్రంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ ఆధ్వర్యంలో నూతన మండల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులు-బాల్ రాజ్ ప్రధాన కార్యదర్శి- బక్రే అనిల్ కోశాధికారి-హడే బాబూరావు ఉపాధ్యక్షుడు-పఠాన్ అహ్మద్ ఖాన్- సలహాదారు ముజీబ్, సభ్యులు-సచిన్,శంకర్,సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అయ్యల సంతోష్ మాట్లాడుతూ ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్అక్షరం,ఆరోగ్యం,అభివృద్ధి అనే నినాదంతో పనిచేస్తుందని,ప్రతి గ్రామానికి సేవ కార్యక్రమాలు విస్తరించే విధంగా సభ్యుల సహాయతో ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బంగారు రవి,జిల్లా ఉపాధ్యక్షుడు రొటే సాయిలు తదితరులు ,పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాలయం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీరామనవమి, శ్రీ సరస్వతి విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు.జంగిలి రాజు జ్యోతి ప్రజ్వలన గావించారు .విజయలక్ష్మి మాతాజీ విద్యాపీఠం ఆవిర్భావం,దాని అవశ్యకతను, శిశు మందిరాల పనితీరును, పంచకోశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జంగిలి రాజు పాల్గొని శ్రీరాముడు ఆదర్శ పురుషుడు అని విద్యార్థులకు సమయసారుని ఆవశ్యకతను మనం జీవన విధానమును చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు నాగిరెడ్డి,ఆచార్య బృందం, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## శ్రీ వీర హనుమాన్ మోటార్స్ షోరూంను ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వీర హనుమాన్ మోటార్స్ తన్వల్ ఎలక్ట్రానిక్ వెహికల్ షో రూం నందు మొదటి కస్టమర్ కి ఎలక్ట్రానిక్ వెహికల్ ను బుధవారం అందించిన బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి . ఈ సందర్భంగా శ్రీ వీర హనుమాన్ మోటార్స్ తన్వాల్ ఎలక్ట్రానిక్ షో రూమ్ యాజమాన్యం బాబాగౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వర్ని మండల నాయకులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నాగులవంచలో భారీ అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామములో రామ సముద్రం చెరువు దగ్గర ఉన్న కొత్త రాముడి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భముగా భారీ అన్నదాన కార్యక్రమము నిర్వహించినారు. వివిధ రకాల వంటలతో రుచికరమైన భోజనములు వేల సంఖ్యలలో హాజరైన భక్తులకు అందించగా, నిర్వాహకులు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చక్కటి కార్యక్రమము నిర్వహించినారు. కార్యక్రమంలో పూజారి వెంకట రామగిరి శాస్త్రి,రాయపుడి వెంకట రామారావు, ఎంపీటీసీ సభ్యులు నాగరత్నం , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య , గ్రామ పెద్దలు వంకాయలపాటి లచ్చయ్య,అంబటి వెంకటి, సామినేని బాబురావు, చిలువేరు సైదులు, నెల్లూరు రమేష్, వంకాయలపాటి సత్యనారాయణ , తోటకూరి వెంకట నరసయ్య , మునుగుంట్ల సుబ్బారావు , ఆలస్యం రవి, అంబటి సైదేశ్వర రావు, అంబటి లచ్చయ్య ,అంబటి సత్యనారాయణ ,తోటకూరి చిన్న ,తుమ్మలపల్లి వెంకట్రావు, కోలేటి నాగేశ్వరరావు, స్వామినేని అప్పారావు,కూచిపూడి రామారావు, అంబటి రాజేంద్ర ప్రసాదు ,కందిమల్ల రామారావు, కందిమల్ల వీరబాబు ,కంబము సత్యం, అనగాని వీరయ్య ,మద్దినేని వెంకటేశ్వర్లు, బైరునాగేశ్వరరావు ,సిలువేరు వెంకన్న, అన్నగాని మంగయ్య , జొన్నలగడ్డ సందీప్ రెడ్డి , కూచిపూడి చంద్రయ్య, బైరు వెంకటేశ్వర్లు ,కందిమల్ల పుల్లయ్య ,బైరు లక్ష్మణరావు, ముప్పడి వెంకటేశ్వర్లు, పరిటాల లింగయ్య, పసుపులేటి శ్రీనివాస్ రావు ,నం జాల నరసింహారావు, బైరు.రామయ్య, భైరు. నాగరాజు భారీ సంఖ్యల్లో భక్తులు హాజరైనారు .

## అంగరంగ వైభవం గా రాములోరి కళ్యాణం...

**ముఖ్య అతిది గా జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీరాముడు అవతరించిన రోజు, సీతారాముల కల్యాణ మహోత్సవం జరిగిన రోజే శ్రీరామనవమి అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని ప్రేమ కుమార్ అన్నారు. అన్యోన్య దాంపత్యానికి సీతారాములు ఆదర్శనీయులని ప్రేమ కుమార్ తెలిపారు.శ్రీరామ నవమి సంధర్భంగా శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థానము, శ్రీ విశ్వనాథ స్వామి ఆలయ సముదాయము.శ్రీహనుమల్లక్ష్మణ సీతా సమేత శ్రీ రామచంద్ర స్వామి వార్ల ఆలయ త్రాయోవింశతి వార్షిక బ్రహ్మోత్సవల్లో బాగంగా , వసంత నగర్ లో సీతా రాముని కళ్యాణం లో ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆలయ అధికారులు ప్రేమ కుమార్ ని శాలువాతో సన్మానించారు..అనంతరం శ్రీరామనవమి సందర్భంగా లినేడు కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమారు నియోజకవర్గంలో వసంత నగర్ , 5వ ఫేస్ వినాయక గ్రౌండ్ , ఏం ఐ జి గ్రౌండ్స్,హెచ్ గ్రౌండ్స్,కేపీహెచ్ బి 1 వ ఫేస్ లో తెలంగాణ స్టేట్ స్ట్రీట్ వెండర్ అసోసియేషన్ వారు నిర్వహించిన, వి.రామారావు నగర్, మోతీనగర్ లలో సీతారాములవారి కళ్యాణము లో పూజ కార్యక్రమములో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , షణ్ముఖ , రఘు , పులగం సుబ్బు ,మధుసూదన్ రెడ్డి , అంజి ,సాలాది శంకర్ ,సత్యసాయి , వీర మహిళలు సత్యా ఎర్ర ,అడబాల లక్ష్మి పాల్గొన్నారు..

## సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు..

**ఆదర్శ పాలకుడు శ్రీరాముడు**

**పరిపాలన దక్షితలో శ్రీరాముడు మేటి**

**అందరికీ శ్రీరాముడు మార్గదర్శి..**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రెండవ రోడ్డులో గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణ వైభవం కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ బండి రమేష్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుమార్తె పట్నం మనిషా రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ శ్రీరాముడు అన్ని వర్గాలకు ఆదర్శ ప్రాయుడని పరిపాలన అధ్యక్షతన శ్రీరాముని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనిషా రెడ్డి పాల్గొనడం అభినందనీయమన్నారు. రాబోయే పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న కూకట్పల్లి కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ గార, పుష్ప రెడ్డి గారు, సత్యం శ్రీరంగం , సాదు ప్రతాపరెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ,శివ పటేల్ గౌడ్ ,శ్రీకాంత్ పటేల్ గౌడ్, రాము, ప్రసన్న కుమార్, అరవింద్ రెడ్డి ,మేకల మైఖేల్ రేష్మ, మనీ ,వాణి , పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో......

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 18-04-2024
4

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం



**టైమ్స్ ఆఫ్ వార్త,మందమర్రి:**
శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని పట్టణం లోని పలు దేవాలయలలో బుధవారం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయం,యాపల్ రామాలయం,3వ జోన్ రామాలయం, పాలచెట్టు పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం, మార్కెట్ ప్రాంతంలోని సాయి బాబా, హనుమాన్ దేవాలయం తదితర వైష్ణవ ఆలయాలలో వైభవోపేతంగా సీతారాముల వివాహ వేడుకలు నిర్వహించారు.సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయాలను శోభాయసుందరంగా అలంకరించారు.ఉదయం నుండే భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆలయాలకు చేరుకొని,ఆనందోత్సాహాలతో కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. నిర్వహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాలలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి,ఆయన సతీమణి సరోజన దంపతులు హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సైతం సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహిఒంచారు.ఈకార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**కాంగ్రెస్ లో చేరిన ముఖ్యనేతలు**

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**

**నార్లాపూర్ సర్పంచ్ అమరసేనా రెడ్డి,చల్మెడ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, ఇప్పనగుల మాజీసర్పంచ్ యాదగిరి, రజకుపల్లి మాజీ సర్పంచ్ నాగరాజు**

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట**



మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బుధవారం నిజాంపేట మండలంలోని నార్లాపూర్ సర్పంచ్ అమరసేనా రెడ్డి, చల్మెడ సర్పంచ్ నర్సింహ్మా రెడ్డి, రజాక్ పల్లి సర్పంచ్ నాగరాజు లతో పాటు నిజాంపేట ఎంపిపి సిద్దిరాములు, తిప్పన్నగుల్ల మాజీ సర్పంచ్ యాదగిరి లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో పూర్తిగా అవినీతి మయం అయ్యిందని... ఏ పల్లె చూసినా అభివృద్ధికి నోచుకోలేక పోయిందని వారు విమర్శించారు. నేడు ఎమ్మెల్యే గా గెలుపొందిన డా. మైనంపల్లి రోహిత్ వంద రోజుల్లోనే చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులమై బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా మా పార్టీ యొక్క కార్యకర్తలు, నాయకులను సైతం త్వరలోనే నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సమక్షంలో భారీ చేరికలు చేర్పించనున్నట్లు తెలిపారు.

## నామినేషన్ ప్రక్రియకు ప్రతిష్టమైన బందోబస్తు

**మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి**

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి**



మెదక్ జిల్లా లోక్సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన పటిష్ట బందోస్త ఏర్పాట్లు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.లోక్సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియకు మూడు అంచల భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈనెల ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు అవంతినే సంఘటన తలెత్తకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు

## నిజాంపేటలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్**



మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం శ్రీ రామ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించామని గ్రామ పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామ యువకులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీరామ చంద్రమూర్తి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర నాయకులు ప్రజలు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామ చంద్రుల కల్యాణ మహోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి దంపతులు**

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా రామంపేట**



మెదక్ జిల్లా రామంపేట మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి శ్రీరామనవమి పురస్కరించుకొని నేడు ఆలయ ప్రాంగణంలో శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి కళ్యాణ మహొత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# హనుమాన్ నగర్‌లో ఘనంగా సీతరాముల వారి కళ్యాణం

**సీతారామ చంద్రమూర్తుల వారి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి.. కాలనీ అధ్యక్షుడు ఎం విఠల్**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీశ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో కాలనీ అధ్యక్షుడు విఠల్ పర్యవేక్షణలో సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ కమిటీ నిర్వాహకులు.ఉదయం నుండి బారులు తీరిన ప్రజలు రాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా దేవాలయ ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్వరాలతో మారుమోగిపోయింది. అనంతరం సీతారామచంద్రమూర్తుల కళ్యాణం వేద పండితుల మంత్రోచరణలతో ఎంతో వైభవంగా నిర్వహించారు. .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ నగర్ లో శ్రీరాముల వారి కళ్యాణం కమిటీ సభ్యుల సహకారంతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తునామాని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.. సీతారామ చంద్రమూర్తుల వారి ఆశీస్సులు దేశ,రాష్ట్ర ప్రజలు హనుమాన్ నగర్ కాలనీవాసులందరిపై ఉండాలని అందరూ ఆనందంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ రాములవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ అధ్యక్షులు ఎం.విఠల్, అంబాల మహేష్ గౌడ్, టీ.నర్సింలు, బాలు యాదవ్,రామ్ రెడ్డి,మల్లికార్జున్,నరసింహ చారి, పరమేష్ గౌడ్,టైల్స్ శ్రీనివాస్, మందుల శివకుమార్,బి.విఠల్, కుమార్ యాదవ్,సోపన్ రావు, సీనియర్ జర్నలిస్టులు కొత్త లక్ష్మణ్ ప్రసాద్, చటమోని రాము యాదవ్, హరికృష్ణ,రాజు యాదవ్, ఎర్రన్న,వీరేష్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,అప్పారావు,వెంకట్ యాదవ్, సతీష్, బస్సు రాము, సిద్ధారెడ్డి లోహిత్,జోగారావు, తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు శ్రీ సీతా రామలింగేశ్వర ఆలయంలో శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మండల ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాం నాగన్నమంచాల గౌరీ శంకర్ జనార్ధన్,భోనగిరి మురళీ,ప్రతాపని వెంకన్న ప్రతాపని శివయ్య గాడి పల్లి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి లో సీతారాముల కళ్యాణం

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**



బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామం ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక హరిహర మార్కండేయ ఆలయంలో పెద్ద ఎత్తున సీతారాముల కళ్యాణం నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సీతారాముల కల్యాణాన్ని కనులారా తిలకించారు కళ్యాణం అనంతరం మహిళలు ఓడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణోత్సవానికి వచ్చినభక్తులకు అన్నదాత కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు,శ్రీవెంకటరమణ రైస్ మిల్ కాచాపూర్, శ్రీ రాఘవేంద్ర రైస్ మిల్ పెద్ద మల్లారెడ్డి, ఈ కార్యక్రమాన్ని ఆర్య వైశ్య సంఘం, వాసవి క్లబ్ పెద్ద మల్లారెడ్డి సంఘ సభ్యులు సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ కాలనీ రామాలయం లో బుధవారం రామానాయుడు ఉత్సవాల సందర్భంగా సీతారాముల కళ్యాణం మహొత్సవానికి మాజీ స్పీకర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి పూలమాల, శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, తోపాటు ఆలయ కమిటీ ప్రతినిధులు లాయర్ లక్ష్మినారాయణమూర్తి ,మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ నసురుల్లబాద్ మండల నూతన కార్యాలయం ఓపెనింగ్

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లబాద్ మండల కేంద్రంలోని బొమ్మనదేవ్ పల్లి చౌరస్తా రోడ్డులో బుధవారం నసురుల్లబాద్ మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఓపెనింగ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌ శ్రీ యెండల లక్ష్మి నారాయణ బాయ్ సాబ్, జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు,జిల్లా ఉపాధ్యక్షులు పి. లక్ష్మీ నారాయణ ..నసురుల్లబాద్ మండల అధ్యక్షులు సున్నం సాయిలు ,,ప్రధాన కార్యదర్సులు మేకల రామన్నా యాదవ్,బీ, నాగరాజు . జిల్లా నాయకులు వడ్ల సతీష్, మహిళ మోర్చా అధ్యక్షురాలు కంది సావిత్రి ,భూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జి లు ,మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పేద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



శ్రీరామనవమి వేడుకలతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు .నాగులవంచ రామసముద్రము చెరువు దగ్గర ఉన్న కొత్త రాముడు దేవాలయము లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగినాయి. పీటలపై అంబటి రాజేంద్రప్రసాదు, శ్రీలక్ష్మి దంపతులు, బైరు నాగరాజు దంపతులు,బేలికొండ నాగరాజు దంపతులు,పంది రాజేష్ దంపతులు కూర్చున్నారు .పురోహితులు రాళ్ల బండి వెంకట రామ శాస్త్రి, అరుణ్ శాస్త్రి వేదమంత్రాల మధ్య కళ్యాణం ఘనంగా నిర్వహించినారు. వేల సంఖ్యల లో పాల్గొన్న భక్తులుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేసినారు .దాత రాయపుడి వెంకట రామారావు ని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పూజారి వెంకట రామగిరి శాస్త్రి,ఎంపీటీసీ సభ్యులు నాగరత్నం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు వంకాయలపాటి లచ్చయ్య, అంబటి వెంకటి, సామినేని బాబురావు, చిలువేరు సైదులు, నెల్లూరు రమేష్,వంకాయలపాటి సత్యనారాయణ ,తోటకూరివెంకట నరసయ్య ,మునుగుంట్ల సుబ్బారావు , ఆలస్యం రవి, అంబటి సైదేశ్వర రావు, అంబటి లచ్చయ్య ,అంబటి సత్యనారాయణ ,తోటకూరి చిన్న ,తుమ్మలపల్లి వెంకట్రావు, కోలేటి నాగేశ్వరరావు, స్వామినేని అప్పారావు, కూచిపూడి రామారావు,అంబటి రాజేంద్ర ప్రసాదు ,కందిమల్ల రామారావు,కందిమల్ల వీరబాబు ,కంబము సత్యం,అనగాని వీరయ్య ,మద్దినేని వెంకటేశ్వర్లు, బైరునాగేశ్వరరావు ,సిలువేరు వెంకన్న, అన్నగాని మంగయ్య , జొన్నలగడ్డ సందీప్ రెడ్డి , కూచిపూడి చంద్రయ్య, బైరు వెంకటేశ్వర్లు ,కందిమల్ల పుల్లయ్య ,బైరు లక్ష్మణరావు, ముప్పడి వెంకటేశ్వర్లు, పరిటాల లింగయ్య, పసుపులేటి శ్రీనివాస్ రావు ,నం జాల నరసింహారావు,బైరు.రామయ్, భైరు.నాగరాజు భారీ సంఖ్యల్లో భక్తులు హాజరైనారు .

TIMES OF VARTHA (18-04-24)f_times of varha main (13-2).qxd 4/18/2024 8:02 AM Page 5



# సివిల్స్‌లో తెలుగు మెరుపులు




దేశంలో ప్రభుత్వ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక సర్వీసులుగా పేరుగాంచిన సివిల్స్‌లో తెలుగు విద్యార్థుల హవా పెరుగుతున్నది. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లను ఎంపిక చేసే సివిల్స్ పరీక్షల్లో ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులే సింహ భాగం ఎంపికవుతున్న పరిస్థితిని తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు క్రమక్రమంగా మారుస్తున్నట్లు ఫలితాలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం సివిల్స్‌కు దక్షిణాది నుంచి ఎంపికయ్యే వారి శాతం పెరగడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. బుధవారం వెలువడిన సివిల్స్ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల నుంచి 60 మంది ఎంపిక కావడం మామూలు విషయం కాదు. దక్షిణాదితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే అయినా ప్రతి ఏడాది సివిల్స్ ఛేదిస్తున్న విద్యార్థుల శాతం పెరగడం ఆశావహ పరిణామంగా చెప్పవచ్చు. తాజా సివిల్స్ విజేతల్లో వంద లోపు ర్యాంకుల్లో నలుగురు తెలుగువారు ఉండడం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 60 మంది దాకా ర్యాంకులు సాధించడంతో సివిల్స్ పట్ల దక్షిణాది ప్రాంతాల మొగ్గు పెరుగుతోందని చెప్పడానికి సూచికగా భావించవచ్చు. ఇప్పటిదాకా ఉత్తరాది రాష్ట్రాలదే సివిల్స్‌లో అగ్రస్థానం. ఇప్పటికీ అగ్రస్థానమే అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల నుంచి, కర్నాటక నుంచి సివిల్స్ విజేతలు రోజురోజుకూ పెరగడం తల్లిదండ్రులు, విద్యార్థుల ఆలోచనల్లో వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. ప్రతి ఏటా యుపిఎస్‌సి ద్వారా సివిల్స్‌లో పరీక్షలు దేశవ్యాప్తంగా జరుగుతాయి. ఈ దఫా వెయ్యి దాకా ఉన్న పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షకు ఏడు లక్షల మంది వరకూ రాశారు. మూడు దశల వడపోతల ద్వారా ఈ పరీక్షను నిర్వహిస్తారు. ముందుగా ప్రిలిమ్స్ ఆ తర్వాత మెయిన్, చివరగా ఇంటర్వ్యూ నిర్వహించి మూడింటి మెరిట్ ఆధారంగా విజేతలను ప్రకటిస్తారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ పరీక్షల్లో ఎంపికైన వారు ప్రజాసేవల రంగంలో కలెక్టర్లుగా, ఎస్‌పిలుగా, విదేశీ సేవల్లో ఉన్నతాధికారులుగా ప్రజాక్షేత్రంలో పని చేస్తారు. అయితే ఈ పరీక్షల్లో విజేతలు ఎక్కువగా ఉత్తరాది నుంచే రావడం ఆనవాయితీగా మారింది. దీనికి గల కారణాలను విశ్లేషిస్తే భిన్న రకాల వాదనలు వినిపిస్తాయి. సివిల్స్‌లో ఎక్కువ మంది అధికారులున్న తొలి పది రాష్ట్రాల్లో ఉత్తరాది నుంచి ఎనిమిది రాష్ట్రాలు ఉంటే దక్షిణాది నుంచి కేవలం రెండు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయంటే ఇందులో సివిల్స్‌లో ఉత్తరాది పట్టు ఏమిటో చెప్పుతున్నది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు మాత్రమే తొలి పది స్థానాల్లో అడుగు భాగంలో దక్షిణాది నుంచి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి అత్యధికంగా 652 మంది సివిల్స్ విజేతులు ఉండగా, ఆ తర్వాత 439తో మధ్యప్రదేశ్, 415తో మహారాష్ట్ర, 378తో పశ్చిమ బెంగాల్, 376తో తమిళనాడు, 342తో బీహార్, 313తో గుజరాత్, రాజస్థాన్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరాం లాంటి కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 316 మంది ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లుగా ఎంపికై దేశవిదేశాల్లో సేవలందిస్తున్నారు. తొలి పది స్థానాల్లో ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు చోటు దక్కలేదంటే ఈ పరీక్షలంటే మనకు అంతగా ఆసక్తి లేదని చెప్పుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని మాధోపట్టి అనే గ్రామం నుంచి 51 మంది ఇప్పటి దాకా సివిల్స్‌లో ఎంపిక కావడంతో ఆ గ్రామం ఐఎఎస్, ఐపిఎస్‌ల ఫ్యాక్టరీగా చెబుతున్నారు. ఉత్తరాదిలోని తొమ్మిది రాష్ట్రాలు, దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలతో పోలిస్తే ఇప్పటివరకు సివిల్స్‌లో 80 శాతం మంది విజేతలు ఉత్తరాది నుంచే వస్తున్నారు. సివిల్స్‌కు ఎంపికై జీవితంలో స్థిరపడడం సుదీర్ఘ ప్రక్రియగా దక్షిణాది ప్రాంతాల వారు భావించడం మూలంగానే సివిల్స్ నుంచి ఎక్కువ మంది ఎంపిక కావడం లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. ఉత్తరాదికంటే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రైవేటు రంగంలో అత్యధిక వేతనాలు లభించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండడం కూడా సివిల్స్ పట్ల తెలుగు వారి అనాసక్తికి మరో ముఖ్యకారణంగా చెబుతున్నారు. దీనికి తోడు ఈ పరీక్ష తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లోనే నిర్వహించడంతో జనాభా ఎక్కువ ఉన్న ఉత్తరాది విద్యార్థులకు హిందీ భాష కూడా ఎక్కువ మంది సివిల్స్‌ను జయించడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. డిగ్రీ పూర్తి కాగానే త్వరగా ఉద్యోగం చూసుకుని, పెళ్ళి చేసుకుని తమ పిల్లలు సెటిల్ కావాలని తెలుగు రాష్ట్రాల తల్లిదండ్రులు భావిస్తున్నారు. అదే సివిల్స్‌లో విజేతలు కావాలంటే మూడు నుంచి నాలుగేళ్లు ఇంకా కాదంటే ఐదేళ్ళ వరకు కష్టపడితే తప్ప విజేతలు కాని పరిస్థితి ఉండడంతో దక్షిణాది వారు సివిల్స్‌లో వెనుకబడిపోతున్నారు. అయితే ఇటీవల కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఏర్పడిన అనిశ్చితితో ఆ ఉద్యోగాలు వదిలి సివిల్స్‌కు దృష్టి మళ్లడం మూలంగా దక్షిణాది హవా ఇప్పుడే ప్రారంభమైందని చెప్పవచ్చు.

## ఘనంగా శ్రీ రామ కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



శ్రీ కొందండరామస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శ్రీతిరుమల తిరుపతి దేవస్తాన పూజారులచే బుధవారం నిర్వహించారు. పీఠలపై రాయపూడి వెంకట రామారావు, గ్రామ పంచాయతి కార్యదర్శి తాళారి జయశ్రీ, కందిమల్ల సైదులు, వెచ్చా మంగయ్య, యలంపల్లి చిన్న అప్పారావు, దంపతులు కూర్చ్ ని స్వామి వారి పెండ్లి జరిపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటి చైర్మన్శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తీర్థ, ప్రసాదములు పంపిణి చేశారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లాలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు. పట్టణంలోని పాలచెట్టు పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలకు ఆయన మండల తహశీల్దార్ చంద్రశేఖర్, పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు లతో కలిసి, పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడు తూ శ్రీరాముడు మానవ విలువ, తల్లిదండ్రులకు అందించే గౌరవం, మంచి కోసం చేసే పోరాటం లాంటి అనేక అంశాలను మనకు ఆదర్శంగా చూపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు


టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో బుధవారం శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోతె గ్రామం లో శ్రీ సీతా రాముల కళ్యాణం అనంతరం సుమారు ఒక వెయ్యి మంది కి అన్నదానం చేశారు. కళ్యాణ మహోత్సవం లో ఆలయ కమిటీ సూరకంటి సంజీవ రెడ్డి ప్రభాకర్ రెడ్డి సామ చిన్న వెంకట్ రెడ్డి దంపతులు సురకంటి సంజీవ రెడ్డి సుజాత బొడ్డు సాలయ్య. మాజి ఉప సర్పంచ్ దోస పాటి రాములు బోల్లం నారాయణ ఐతబోయిన వెంకన్న పోతులూరి ఇండ్ల పర్శరాములు అప్పల దేవయ్య నాగిరెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి కళ్యాణం..

**ముఖ్య అతిది గా పూజలో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్, జీవిఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రముఖ ఆలయాలతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై రాములవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు . కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ కుకట్పల్లి రామాలయంలో, వసంత నగర్, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 2,బాలనగర్, బోయిన్పల్లి, హస్మత్ పేట్, బేగంపేట లలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణానికి ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భక్తులకు శ్రీరామనవమి ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులందరూ సుఖసంతోషాలతో పిల్ల పాపలతో ఆనందంగా ఉండాలని కోరారు. సత్యం శ్రీరంగం, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సునీత మహేందర్ రెడ్డి తనయ మనిషారెడ్డి ,పుష్ప రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, యాదగిరి, రాజేందర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



శ్రీరామ నవమి సందర్భంగా బాన్సువాడ రూరల్ మండలం దేశాయిపేట, కొల్లూరు, తిర్మలాపూర్, పోచారం గ్రామాలు ,బాన్సువాడ పట్టణంలోని పాత రామాలయం, శ్రీరామ కాలనీలోని రామాలయాలలో జరిగిన సీతారాముల కళ్యాణంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి-పుష్ప దంపతులు. పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్, బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి పోచారం భాస్కర్ రెడ్డి-సోని రెడ్డి దంపతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు.

## కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు

టైమ్స్‌ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. శ్రీరామనవమిని పురస్కరించుకొని వేద పండితులు కలకోట గోపాలాచారి, అర్చకులు రాంబాబు, శ్రవణ్, రమణ ఆధ్వర్యంలో సీతారాములకు వివాహ వేడుక నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో సీతమ్మకు రామయ్య తాళి కట్టిన దృశ్యాన్ని వీక్షించడానికి భక్తులు వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం భక్తజనానికి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. స్థానిక ఎమ్మెల్యే నాగరాజు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, హన్మకొండ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎస్సై ప్రవీణ్ కుమార్, భక్తజనం పాల్గొన్నారు. అంతకుముందు, రామాలయం నుంచి కొత్త బస్టాండ్ మీదుగా ఫిరంగిగడ్డ వరకు శ్రీరామ శోభాయాత్ర నిర్వహించారు. రామభక్తులు జై శ్రీరామ్ నినాదాలతో పురవీధులు మార్మోగిపోయాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాడిపెల్లి రాజు, పెద్దూరి రాజు, తేజా నాయక్, దేవేందర్రావు, కొండేటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లందలో శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయం**

**వేడుకల్లో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు**

ఇల్లంద గ్రామంలో శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు పాల్గొని, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గ్రామ భక్తులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు ధర్మం కోసం, న్యాయం కోసం, తన రాజ్యంలో ధర్మపాలనా అందించాడన్నారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పాలన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ చైర్పర్సన్ అరుణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, కౌన్సిలర్ సుధీర్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, అఫ్సర్, సిలివేరు శ్రీధర్ యాదవ్, దుబ్బాక శివకుమార్, ఆరెల్లి ప్రభాకర్, జన్ను బిక్షపతి, పులి శ్రీను, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

**ఐనవోలులో...**

హన్మకొండ జిల్లా ఐనవోలులోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నాగేశ్వర్ రావు, అర్చకులు రవీందర్, మధుకర్ శర్మ, పురుషోత్తం శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**అయోధ్య గుడిలో ఆ బాల రాముడి నుదుట మీదకు సూర్య కిరణాలతో సూర్య తిలకం అద్భుతంగా ఉంది : రాజేశ్వర్ రావు**

**ప్రత్యేక పూజలో ఈటెల రాజేందర్‌తో కలిసి పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అసోసియేషన్ సభ్యులు, పలు దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి, బాలాజీనగర్, మూసాపేట్, ఫతేనగర్, బాలానగర్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరాముల వారి ఆశీస్సులు అందరిపై ఉన్నాయని, ప్రతి పండుగను ఆనందగా జరుపుకుంటున్నామని అన్నారు. బాల రామున్ని జనవరి 22న అయోధ్య మందిరంలో ప్రతిష్ఠించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అయోధ్య గుడిలో నేరుగా ఆ బాల రాముడి నుదుట మీదకు సూర్య కిరణాలతో సూర్య తిలకం అద్భుతంగా ఉందని అన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆ తర్వాత మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ తో కలిసి పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

## ప్రదాన అర్చకులు వేల్పూరి రాము ఆధ్వర్యంలో శ్రీ సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి డివిజన్ అస్ బెస్టస్ కాలనీ లోని భక్త ఆంజనేయస్వామి ఆలయం లో ప్రదాన అర్చకులు వేల్పూరి రాము ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం నిర్వహించారు. వైబవోపెతంగా నిర్వహించిన కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకుల తొ పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వికరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ చైర్మన్ ఎం పాండు, ప్రసిడెంట్ ఈ పాండు, కమిటీ సభ్యులు వై ఎచ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, సిద్ధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-04-24)f_times of varha main (13-2).qxd 4/18/2024 8:02 AM Page 6



# చల్మెడ లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన అడిషనల్ డీసీపీ నంద్యాల ఫణి కుమారి-నరసింహారెడ్డి దంపతులు
- ఆలయ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి దంపతులు
- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యంరెడ్డి







టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట

మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని చల్మెడ గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం చల్మెడ ఆలయ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. చల్మెడ వాస్తవ్యుడు మల్కాజ్గిరి లా అండ్ ఆర్డర్ అదనపు డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి దంపతులు కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆలయ పూజారులు భక్తులు మేళతాళాల మధ్య సీత రామచంద్రుల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి కళ్యాణ మండపంలో సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ల్యాండ్ ఆర్డర్ అదనపు డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ప్రతి ఏటా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. స్వామివారి కృపా కటాక్షంలు గ్రామస్తుల అందరి పైన ఉండాలన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చప్పట ముత్యం రెడ్డి తాజా మాజీ సర్పంచ్ చప్పట నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు బాజ రమేష్, అక్కపల్లి అబ్బారెడ్డి నంద్యాల ముత్యంరెడ్డి,ఆకుల రాజు, చప్పెట సంతోష్ రెడ్డి బొమ్మని మల్లేశం దొంతరమైన మధు, చాట్లపల్లి రాజా గౌడ్, బాజ నాగరాజు, మరియు ఆకుల ఎల్లం. సంగెపు నారాయణ, పల్లె బుచ్చయ్య, బైండ్ల లక్ష్మణ్, బైండ్ల పరుశరాములు,గ్రామ పెద్దలు పుర ప్రముఖులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## శ్రీ కళ్యాణ రామచంద్రస్వామికి ఎదురుకోళ్ల కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ జిల్లా రామంపేట మండల కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించారు. స్థానిక కళ్యాణ రామచంద్ర స్వామి దేవాలయం నుండి పూర్వవీధుల గుండ శ్రీ సీతారామచంద్రస్వామి లక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహాలను ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. డప్పు సప్పులతో భక్తి గీతాలు భజన కీర్తనలతో ఎదుర్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చేపల వేటకు వెళ్లి గుంతల పడి వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా నిజాంపేట



మెదక్ జిల్లా నిజాంపేట్ మండల్ నస్కల్ గ్రామంలో నిరీటి వెంకటయ్య వయసు 56 నస్కల్ గ్రామ శివారులోని మంగళవారం రాత్రి చేపలు పట్టడానికి వెళ్లి చేపలు పడుతున్నంగా చేపల వల తట్టి గుంతలో పడి మృతి చెందాడు. గ్రామంలోని స్థానికుల సమాచారం మేరకు సభ్యులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్నారు. ఈ మృతుడి కుటుంబ వివరాలు ఇంకా పూర్తిగా తెలియవలసి ఉంది

## శ్రీరామనవమి కళ్యాణోత్సవంలో ఒకే వేదికపై ఇద్దరు ప్రత్యర్థులు



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా కేంద్రంలో శ్రీ కోదండ రామాలయంలో బుధవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. కళ్యాణ మహోత్సవంలో రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు సైతం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాములవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు

## కొండకల్ తండాలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ తండాలో శ్రీరామ నవమి సందర్భంగా వల్లభ రాయుని గుట్ట మీద ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో గుడి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాతల కాలం నుండి ఈ ఆలయంలొ వస్తున్న ఈ ఆనవాయితీ సాంప్రదాయాలతో శ్రీరామ నవమి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్ మాట్లాడుతూ సితారాముల అశిసులు గ్రామస్థుల అందరి పైన ఉండాలని అనారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలురాథోడ్ శంకర్ ,రాథొడ్ చందర్ ,రాథోడ్ మోహన్,రాథోడ్ బాబు,రాథోడ్ రవి ,రాథోడ్ వసన్,రాథోడ్ బాలు, పాత్లోత్ లక్ష్మణ్ ,పాత్లోత్ గోపాల్ ,మూడవత్ రాజు ,మూడవత్ కిషన్ ,నున్సవత్ రవి ,నున్సవత్ సురేష్ ,మేఘవత్ సేవ్య నాయక్ ,మేఘవత్ టోపీయా ,వర్థ్య రాము ,వర్థ్య సేవ్య పాల్గొన్నారు.

## పునాదులు కూడా ఉండవు

(మొదటి పేజీ తరువాయి)..



మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కవిత జైలుకు పోయినా మాజీ సిఎంకు బుద్ధి రాలేదన్నారు. అవినీతి చేసిన ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క ఎంపి సీటు కూడా బిఆర్ఎస్‌కు రాదని వ్యాఖ్యానించారు. రెండు లక్షల రుణ మాఫీకి తమ ప్రభుత్వం కట్టుబడి స్పష్టం చేశారు.

## బిజెపి దమ్ము చూపించి దుమ్ము లేపుదాం రండి కదలి రండి..

### బిజెపి ఎంపీ రఘు నందన్ నామినేషన్

### బిజెపి శ్రేణులకు కార్యకర్తలకు పిలుపు.. పాల్గొననున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

### పాల్గొననున్న గోవా సీఎం ప్రమోద్ సావంత్.



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా కలెక్టరేట్లో మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు రేపు నామినేషన్ వేయనున్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ బీజేవైఎం యూత్ ఆధ్వర్యంలో మెదక్ రాందాస్ చౌరస్తా నుండి భారీగా బైక్ ర్యాలీ కలెక్టర్ రెడ్డి వరకు తీయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవా సీఎం ప్రమోద్ సావంత్, కేంద్రమంత్రికిషన్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కావున బిజెపి నాయకులు కార్యకర్తలు బిజెపి శ్రేయోభిలాషులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలనిరఘునందన్ రావు కోరారు.

## ఎమ్మార్పీఎస్ భువనగిరి పార్లమెంటరీ స్థాయి సమావేశానికి విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

21న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో భువనగిరి పార్లమేంటరి స్థాయి ఎంఆర్‌పిఎస్ ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడు తుందని యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజారు అవుతున్నారని తెలిపారు. కావునా భువనగిరి పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గల, మండల నాయకులు, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్య లో పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని లింగుస్వామి కోరుతున్నారు.

# అత్తమామల వేధింపులు తాళలేక రోడ్డు ఎక్కిన మహిళ

### భర్త చనిపోయి నెల రోజులు కాకుండానే మొదలైన వేధింపులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తన భర్త చనిపోయి నెల రోజుల గడవక ముందే అత్తింటి వేధింపులు తాళలేక మండుటెండలో మంగళవారము వారి ఇంటి ముందే కూర్చొని తనకు న్యాయం చేయాలంటు సుమారు రెండు గంటల పాటు ఎండలో కూర్చున్న ఘటన పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో చోటచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని బోస్ బొమ్మ సెంటర్ లో కూల్ డ్రింక్స్ వ్యాపారం చేసుకుంటు బండి యాకోబు నివాసం ఉంటున్నాడు. యాకోబుకు ముగ్గురు కుమారులు సంతానం ఉన్నారు. అతని రెండవ కుమారుడు బండి సురేశ్ ఇటీవలే రైలు ప్రమాదంలో అనుమానాస్పదంగా మృతీ కూడా చెందడం జరిగింది. ఇదిలా ఉండగా తన భర్త కర్మ జరిగిన తరువాత నుంచి అత్తింటి వేధింపులు తాళలేక పోతున్నానని బండి రచన కన్నీటి పర్యంతమైంది. ఖమ్మం పట్టణానికి చెందిన కిల్లా సుబ్రమణ్యం కుమార్తె బండి రచన ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని హార్టికల్చర్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తుంది. ఆమెకు యాకోబు రెండవ కుమారుడు సురేశ్ తో ఫిబ్రవరి 23న,2022 వ సంవత్సరంలో వివాహం జరిగింది. వారి వివాహం అనంతరం కొన్ని రోజుల వరకు అన్యోన్యంగా ఉంటూ వచ్చారు. కొన్ని నెలల తరువాత అత్తమామలు బండి యాకోబు,విజయకుమారి,బావ చిరంజీవి,తోటి కోడలు క్రిష్ణ ప్రియాంకల జోక్యంతో వారి కుటుంబంలో కలహాలు చెలరేగాయి. రచనది తమ మతం కాదంటూ అనేక విధాల వేధించే వారిని వాపోయింది. తన యొక్క అత్తమామలు, బావ,తోటి కోడల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు చేయడం జరిగింది. తన భర్త బ్రతికి ఉండగా అతనికి,వారి సోదరుడికి మధ్య ఆర్థికపరమైన లావాదేవీలు విషయంలో వివాదాలు జరిగేవని తెలిపింది. తన సూరిటీతో సుమారు వివిధ బ్యాంకుల్లో 35 లక్షల రూపాయల మేర లోన్లు తీసుకొని వ్యాపారానికి ఉపయోగించారని తెలిపింది. తన భర్త మరణ అనంతరం అత్తమామలు తనని డ్యూటీకి వేళ్ళు సమయంలో తన హ్యాండ్ బ్యాగు,బెడ్ రూమ్ లోకి వచ్చి నా కుమారుడి యొక్క లాప్ టాప్,ఛార్జర్ కనిపించడం లేదు నీవే దొంగిలించావు అంటూ తనని ప్రతీ రోజు వేధిస్తూ తనపై దొంగతనం నెపం మోపుతున్నారని తెలిపింది. తాను ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో తన తోటి కోడలు బండి కృష్ణ ప్రియాంక,అత్త విజయ్ కుమారి కలిసి తన మొహంపై దిండుతో నొక్కి చంపే ప్రయత్నం చేసినట్లు ఆమె తెలిపింది. తన భర్త చనిపోయిన దగ్గర నుంచి నా కుమారుడు నిన్ను చేసుకోవడం వల్లే చనిపోయాడంటూ అత్తమామలు ప్రతిరోజు మానసికంగా వేధించే వారిని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఇంటికి వచ్చిన వారి యొక్క బ్యాగులు చెక్ చేసేన తరువాతే వారిని లోనికి అనుమతించే వారని ఆమె తెలిపింది. తన భర్త కూడ తాను డ్యూటీ కి వెళ్లాలంటే తనతో పాటు అతను వచ్చేవాడని ఒకవేళ అతను రాని సమయంలో నేను డ్యూటీకి వెళ్లే సమయంలో అతనికి గూగుల్ లొకేషన్స్ తో ఫోటోలు పెట్టమనే వాడని కూడ తెలిపింది. సురేశ్ ఖమ్మం పట్టణంలోని ముస్తఫా నగర్ నందు ల్యూమినస్ బ్యాటరీ షాప్ నడిపిస్తూ ఉండేవాడని ఆమె తెలిపింది. అత్తింటి వేధింపులు తాళలేక తాను రోడ్డుపై వచ్చి కూర్చున్నట్లు ఆమె తెలిపింది. తననీ చంపితే తన ద్వారా తీసుకున్న 35 లక్షల రూపాయల లోన్ అమౌంట్ మాఫీ అవుతుందనే ఎత్తుగడ వేసి తనని చంపే ప్రయత్నం చేస్తున్నారని తెలిపింది. ఏమీ జరిగిందో ఏమో కానీ తన భర్త సురేశ్ ట్రైన్ ప్రమాదంలో దుర్మరణం చెందడం పట్ల తనకు అనుమానం ఉందని,అతను చివరిగా ఎవరితో ఫోన్ మాట్లాడాడో ఫోన్ కాల్ లిస్ట్,రికార్డ్ బయట పెట్టాలని,అలాగే తన అత్తమామలు,బావ చిరంజీవి,తోటి కోడలు క్రిష్ణ ప్రియాంక నుంచి తనకు ప్రాణ హాని ఉందంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు రచన తెలిపింది. తన బిడ్డ నడి రోడ్డుపై మండుటెండలో ఉండటం చూసిన తండ్రి సుబ్రమణ్యం,ఆమె తల్లీ,సోదరిలు చూసి కన్నీటి పర్యంతమైయ్యారు. సుఖంగా బ్రతుకుతుందని అత్తింటికి పంపిస్తే ఇక్కడ పడే నరకయాతన ఇన్ని రోజులు తన బిడ్డ ఏ నాడూ తమకి చెప్పలేదని వాపోతున్నారు. తమ బిడ్డకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (18-04-24)f_times of varha main (13-2).qxd 4/18/2024 8:02 AM Page 7



## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం





జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం వెంకటాచారి,ఆరాధ్యఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు తాడోజు ఆచారి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్,కొమ్ము విజయకుమార్,దేవరకొండ సందీప్,పజ్జురి మోహన్ రెడ్డి, కొప్పుల సత్తిరెడ్డి, కుంభం జగన్, గుడిపల్లి సోమిరెడ్డి,కుంభం మల్లయ్య,కీర్తి వెంకటేశ్వర్లు, జెరిపోతుల సోమయ్య, దాసరి సోమయ్య,నర్సింగ కృష్ణమూర్తి, తాటిపాముల జలంధర్, బింగి కృష్ణమూర్తి,పున్న హరిప్రసాద్, అర్వపల్లి పవన్ ఆచార్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం

**అధిక సంఖ్యలో హాజరైన గ్రామస్తులు..**

**అన్నదాన కార్యక్రమం.**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రములో శ్రీ రామ నవమిని పూరస్కరించుకొని, బుధవారం, సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కనులవిందుగా, నరసింహ సురేష్ పంతుల చేతుల మీదుగా, మాక్లూర్ విడిసి జరిపించింది. మాక్లూర్ గ్రామస్తులు సీతారాముల ఉత్సవ విగ్రహాలను, హనుమాన్ ఆలయము నుండి వేడుకొలుగా, టపాసులు కాలుస్తూ,డప్పు వాద్యాలతో నూతంగా నిర్మించిన, రామాలాయానికి తీసుకు వచ్చారు. రామాలములో సురేష్ శాస్త్రి శ్రీరాములవారి, విగ్రహ నుదిటిన, సూర్య తిలకం పడేల అద్దముతో చూయించారు. సీతారామ విగ్రహాలకు బాసింగాలు దరింపజేసి, జిలకర బెల్లం తలపై యుంచి, కళ్యాణం జరిపించారు. ఈ సందర్భముగా సురేష్ పంతులు మాట్లాడుతూ, మనుష్యజన్మలో కుమారుడు జన్మిస్తే, తదనంతరం అతను కర్మజరిపిస్తే,ఏడుజన్మలనరకం తప్పి పుణ్యపలం లస్తుందని, అలాగే కూతురు జన్మించిన తరువాత, కాన్యదానం జరిపిస్తే అటు ఏడుతరాలు,ఇటు ఏడు తారల పాపం తొలిగి పుణ్యపలం లబించి స్వర్గలోక ప్రాప్తి లభిస్తుందన్నారు. ఈ సీతారాముల లాళ్యాణం జరిపించినా, తిలకించిన అలాంటి పుణ్యమే లభిస్తుందన్నారు. ఈ కార్యాక్రమములో విడిసి అధ్యక్షులు కమ్మరి నరేందర్ దంపతులు, మాజి సర్పంచ్ బి.అశోక్ రావు,సతీమణి రామ,, నర్సింగ్ రావు దంపతులు గంగాధర్ గౌడ్ దంపతులు పెడ్లి పెద్దలుగా వ్యవారించి కళ్యాణ తంతు జరిపించారు. కళ్యాణ అనంతరం విడిసి ఆధ్వర్యలో అన్నదాన కార్యక్రమం జరి పించారు. కార్యక్రమములో విడిసి, రామాలయకమిటి, అధిక సంఖ్యలో మహిళ మణులు.యువతి, యువకులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.







## వెంటిలెటర్ పై మృత్యువుతో 6వ తరగతి

# విద్యార్థి ఐదు రోజుల పోరాటం మృతి

**ఫుడ్ పాయిజన్ విద్యార్థులకు వైద్య సేవలందించే సామర్థ్యం లేని భువనగిరి రెఫెరల్ ఏరియా ఆసుపత్రి డాక్టర్లు**

**గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది అలసత్వం నిర్లక్ష్యం**

**వాంతులు విరోచనాలతో ఆసుపత్రి పాలైన 45 మంది విద్యార్థులు**

**విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతకి గురైన తోటి విద్యార్థులు**

**ఎలక్షన్ కోడ్ సాకుతో స్పందించని జిల్లా యంత్రాంగం,**

**మానవత దృక్పథంతో స్పందించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం**

**మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ దళిత సంఘాల డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి








విద్యార్థి ప్రశాంత్ ఫైల్ ఫోటో

మూడు దశాబ్దాల క్రితం 12 ఎకరాల విస్తరణలో నెలకొల్పిన సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో నెలకొన్న దుస్థితి కారణంగా 6వ తరగతి చదివే దళిత విద్యార్థి ఆరు రోజులపాటు మెరుగైనవి వైద్యం పేరిట వెంటిలేటర్ పై మృత్యుతో పోరాడి ఎట్టకేలకు అసవులు బాసిన సంఘటన విషాదాన్ని మిగిల్చింది. ఈ నెలలో ఉగాది పండుగ, అనంతరం పవిత్ర రంజాన్ పండుగ ల సందర్భంగా భువనగిరి సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వార్డన్లు విద్యార్థులకు అల్పాహారం ఏమిచ్చారో ఏమోగానీ వాంతులు విరోచనాలతో ఒక్కసారి విద్యార్థులు ఉలిక్కిపడ్డారు. సత్వరం స్పందించాల్సిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్లు స్పందించకపోవడంతో విద్యార్థులు రెండు రోజులపాటు హాస్టల్లోనే ప్రాథమిక వైద్య చికిత్స పొందుతూ ప్రానాల పైకి తెచ్చుకున్నారు. తొమ్మిది సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న శ్రీరామ్ శ్రీనివాస్, వార్డెన్ ఎం పాండురయ్యతోపాటు ఇతర సిబ్బంది పాఠశాలలో అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు చికిత్స కోసం అల్లాడిపోయారు. పేరుకే గురుకుల పాఠశాలలో సుమారు 50 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పనిచేస్తుంటారు. నిబంధన మేరకు వీరందరూ హాస్టల్లోనే విద్యార్థులతో పాటు నివసించాల్సి ఉంటుంది. కానీ ఏ ఒక్క అధ్యాపకుడు తమ విధులు అయిపోగానే హైదరాబాద్ కు అప్ అండ్ డౌన్ చేస్తుంటారు. ఈ కారణంగా ఇటీవలనే నియమితురాలైన ఏఎన్ఎం కూడా అనుభవ రాహిత్యంతో తక్షణం స్పందించకపోవడంతో విద్యార్థులు వాంతులు వేరేచనాలతో బలహీనపడ్డారు. అయినప్పటికీ ఆలస్యంగా స్పందించిన ప్రిన్సిపాల్ సిబ్బంది భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పెరుకే భువనగిరి పెద్ద ఆసుపత్రి అయినా అందులో పనిచేసే డాక్టర్లు క్వాలిఫైడ్ డాక్టర్స్ అయినా వాంతులు విరోచనాలను కట్టడి చేసే వైద్యం వారికి తెలియకపోవటం ఏంటని పలువురు ఆశ్చర్యచకి లవుతున్నారు. ఏది ఏమైనా ఉజ్వల భవిష్యత్తు కలిగిన దళిత విద్యార్థి హైదరాబాదులోని రెయిన్ బో వంటి పెద్ద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందదం తల్లిదండ్రులకు శోకసముద్రంలో మునిగిపోయారు. పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లి గ్రానికి చెందిన చిన్నలచ్చి మహేష్, పారిజాతల కు ఇద్దరు కుమారులు కుమార్తె. తండ్రి మహేష్ ప్రైవేట్ డ్రైవర్గా పనిచేస్తుండగా, తల్లి పారిజాత కూలి పని చేసుకుంటూ జీవనోపాధి గడుపుతుంటు ఉంటుంది. తన పెద్ద కుమారుడు ప్రశాంత్ కు ఉన్నత చదువులు చదివిపించాలన్న ఉద్దేశంతో భువనగిరిలోని సంక్షేమ గురుకుల పాఠశాల లో ఐదవ తరగతిలో చేర్పించారు, ఈ సంవత్సరం ఆరవ తరగతిలో చదువుతున్నాడు. పరీక్షలు కాగానే ఇంటికి వెళ్లి పోవాలన్న సంతోషంలో ఉన్న సందర్భంగా ఉగాది పండుగ పచ్చడి, రంజాన్ పండగ సేమియాలు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వార్డెన్ ఇచ్చిన పులిహోర విద్యార్థుల పాలిట శిక్షగా మారింది. ఒక్కసారిగా నాలుగు పదుల సంఖ్యలో విద్యార్థులకు వాంతులు విరోచనాలు కావడంతో విద్యార్థుల కు తల్లి లాంటి ప్రిన్సిపాల్, వార్డెన్లు, అధ్యాపకులు సత్వరం అందుబాటులో ఉన్న భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలను అందించకపోవడంతో పరిస్థితులు విశమించాయి. ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా అస్వస్థకుగురి కావడంతో భువనగిరి ఏరియా ఆసుపత్రి డాక్టర్లు ఎమర్జెన్సీ కనీస వైద్య సేవలను అందించడంలో విఫలం కావడం, హైదరాబాద్ లోని ఆస్పత్రులకు రిఫర్ చేయడం పట్ల పలువురు భువనగిరి ఏరియా ఆసుపత్రి సిబ్బంది సామర్థ్యం పై విమర్శిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా యంత్రాంగం రాజకీయాలకతీతంగా విద్యాసంస్థలు నడుస్తాయన్న విషయాన్ని మరిచి ఎన్నికల కోడ్ పేరిట అందరూ మొఖం స్టార్ట్ చేయడం పట్ల పట్టణ ప్రజలు విద్యార్థులు తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. పిల్లలు వైద్య సేవలు పొందుతున్న ఆస్పత్రుల వద్ద చౌటుప్పల్ ఆర్డీవో, తుర్కపల్లి తాసిల్దార్, పోచంపల్లి గిర్దవార్ లను పంపినప్పటికీ వారు ప్రేక్షకు పత్ర వహించడం తప్ప, ఆస్పత్రులలో చోటు చేసుకుంటున్న పరిణామాల పై జిల్లా కలెక్టర్ కు నివేదికలు అందించుకపోవడంతో మిరాకిల్, రెయిన్బో ఆస్పత్రిలో డాక్టర్లు పిల్లల అందిస్తున్న వైద్యం అగమ్య గోచరంగా మారింది. ఫుడ్ పాయిజన్ కు వైద్య సేవలు అందించాలని పెద్దపెద్ద ఆస్పత్రిలో డాక్టర్లు చేసిన వైద్యం ఏ ఏ వైద్యం కే సీట్లను దళిత పఘాల నాయకుల అందచేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం డబ్బులు దండుకోవడానికి ఆస్పత్రిలోని వెంటిలేటర్ చికిత్స అందించాలని వారు ఆరోపిస్తున్నారు. ఉజ్వల భవిష్య కలిగిన ఒక దళిత ఆరో తరగతి విద్యార్థి కోల్పోయిన ప్రాణాలను ఎవరు వెలగట్టగలరని వారు అంటున్నారు. సెలవులలో వచ్చి నన్ను తీసుకుపోవా మమ్మీ అన్న మాటల పిలుపు ప్రశాంత్ తల్లిదండ్రుల, కుటుంబ సభ్యుల రోదనలతో ఆస్పత్రి ఉలిక్కిపడ్డది. అదే ఉన్నత కుటుంబాల పిల్లలకు ఇతివంటి పెద్ద పెద్ద ఆస్పత్రిలో పేలమైన వైద్యాన్ని అందిస్తారా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఏదేమైనా భువనగిరి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్య వైఖరితో ఇంకేంత మంది విద్యార్థులు మృత్యువాత పడాలా అని దళిత ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని, ఆ కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని, ఆర్థిక సాయం అందిస్తూ అంత్యక్రియలకు కావాల్సిన డబ్బును సమకూర్చాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాజీ భువనగిరి మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఇతర నాయకులు యాదాద్రి భువన జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశారు. భువనగిరి గురుకుల సంక్షేమ శాఖ హాస్టల్లో 9 సంవత్సర కోట్ల అవినీతి కుంభకోణంపై విచారణ జరపాలి. ప్రభుత్వ మెనూ ప్రకారం సరుకులను సర్ఫరా చేస్తున్న కాంట్రాక్టర్ల చేతివాటంపై విచారణ జరపి కఠినంగా శిక్షించాలి, గత తొమ్మిది సంవత్సరాలుగా విధులకు రాకుండా సంతకాలు పెట్టి జీతాలు కాజేస్తున్న సిబ్బందిపై విచారణ జరపాలి. సమస్యల లోగిళ్ళలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ గురుకుల పాఠశాలలు కొట్టిమీట్టాడుతున్న అణగారిన హరిజన గిరిజన గ్రామీణ ప్రాంతాలకు చెందిన కుటుంబాల విద్యార్థులకు ఉన్నతమైన అత్యున్నతమైన విద్యను 5 వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యను సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 రెసిడెన్షియల్ పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబడుతున్నాయి. అయితే ఈ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏనాడు ఆ సంస్థ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో కోట్లాది రూపాయల అవినీతి చోటు చేసుకున్న ఆ సంస్థ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఆ సంస్థ కొన్ని పేరు మసకబారి పోతుంది. విద్యార్థులకు కావాల్సిన కనీస అవసరాల విషయంలో కూడా సంబంధిత అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లకపోవడంతో నామ్ కే వాస్తే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థలుగా మారాయి. 2014లో ఈ సంస్థ స్వతంత్ర సంస్థగా మారినప్పటికీ ఈ గురుకులాలలో ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థుల నిత్యం అనుభవిస్తున్న గోస చూసిన ఉన్నతాధికారులు కరువయ్యారని, ఆ సంస్థ పేరు గొప్ప.. చర్యలు దిబ్బల తయారైందని దళిత ఐక్యవేదిక నాయకులు ఆరోపిస్తున్నారు. ఉత్తమ మెను ద్వారా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించడం సమస్త ముఖ్య ఉద్దేశం, అయితే గురుకులాలలో పనిచేసే అధ్యాపక బృందం అవినీతికి పాల్పడడంతో రోజువారి మినులో పొందుపరిచిన నాణ్యత ఆహార ప్రమాణాలు పర్యవేక్షించగానే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకం ఆహార పదార్థాలు విద్యార్థులకు అందజేస్తూ గురుకులాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్, వార్డెన్ లో లక్షల రూపాయలను సంపాదించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేగాక విద్యాసంస్థలో పనిచేస్తున్న అనేకమంది అధ్యాపకులు ప్రిన్సిపాల్స్ లతో కుమ్మక్కై విధులకు హాజరు కాకుండానే అటెండ్ అండ్ రిజిస్టర్లలో సంతకాలు పెట్టి నెల నెల లక్షల జీతాలు పొందుతున్నట్లు విశ్వసినే సమాచారం.సొసైటీ నిబంధనల మేరకు విద్యార్థులకు అందించే రోజువారి అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ రాత్రి భోజనం, వాటి నాణ్యత ప్రమాణాలను సంబంధిత గురుకుల పాఠశాలల అధ్యాపకులు ప్రతిరోజు, వారాంతం, నెలవారీ నివేదికలను రూపొందించిన సాఫ్ట్వేర్ ద్వారా ఉన్నతాధికారులకు నివేదికలను పంపించాల్సి ఉంటుంది. అంతేగాక నమోదైన విద్యార్థుల హాజరు, మెనూ జాబితా యొక్క ప్రారంభ నిల్వలు, నమోదు చేసిన మిగిలిన బ్యాలెన్స్ నిలువల వివరాలను తేదీల వారీగా నమోదు చేసుకున్న వాటిని ఉన్నత అధికారులకు నివేదికలను సమ్మె సమర్పించాల్సి ఉంటుంది. అంతేగాక తేదీల వారీగా కొనుగోలు చేసిన సామాగ్రి, కాంట్రాక్టర్లు సప్లై చేసిన సామాగ్రి సమగ్ర వివరాలను హెడ్ ఆఫీస్ కు ప్రతిరోజు అప్ లోడ్ చేయాలి అంటుంది. అంతేకాక ప్రభుత్వం రూపొందించిన మెనూ మేరకు రోజువారీగా విద్యార్థులకు అందజేసే అల్పాహారం భోజనం సాయంత్రం స్నాక్స్ రాత్రి భోజనం లో ఏ బస్సులను ఇస్తున్నారన్న వివరాలను అంశాల వారీగా ఉన్నత అధికారులకు నివేదికలను అందించాల్సి ఉంటుంది. కానీ అనేక సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్లో నామమాత్రపు ఆడిట్ కావడంతో కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులు అవినీతి అధికారులకు వరంగా మారింది. ప్రతినెల ఇంటర్ పిల్లలకు, అదేవిధంగా ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్య అభ్యసించే పిల్లలకు ప్రభుత్వం అందజేయాల్సిన కాస్ప్మటి చాట్ చేసిన కూడా పిల్లలకి ఇవ్వకుండా సంక్షేమ శాఖ పాఠశాలలో ప్రిన్సిపాల్ సిబ్బంది కాల్ చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాస్మొటిక్ చార్జెస్ చెల్లించమని అడిగితే అవి వచ్చినప్పుడు మీ అకౌంట్లో పంపమని ప్రిన్సిపాల్లు కొన్ని సంవత్సరాలుగా దాటేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు అందజేసే తిను బండారురాల నాణ్యత ప్రమాణాలను పరీక్ష చేసే ఫుడ్ సేఫ్టీ అధికారులు సంవత్సరానికి ఒకసారి అయినా సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారని స్వయాన విద్యార్థులే ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ విడుదలవారీగా మీ తల్లి నిర్వహిస్తూన్న వార్డెన్లు, వంట చేసే కుక్కులు కలిసి ప్రతి నెల ఎంత సంపాదిస్తున్నారో ప్రతి నెల క్వార్టర్ సంవత్సరం ఆడిట్ చేసే అధికారులకే తెలుసని దళిత విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. సంక్షేమ హాస్టల్ లో విద్యాభ్యసించే విద్యార్థులకు ప్రతినెల లో 20 రోజులు ప్రతి విద్యార్థికి ఉడకబెట్టిన గ్రుడ్లు, నెలలో 12సార్లు విద్యార్థులకు అరటి పండ్లు, వారంలో ప్రతిరోజు స్నాక్స్, వారంలో ఐదు సార్లు మటన్ గాని చికెన్ తో చేసిన కూర తో రాత్రిపూట భోజనంలో ఇవ్వాల్సి వస్తుంది. కానీ ప్రభుత్వం రూపొందించిన నేను చార్ట్ ప్రకారం విద్యార్థులకు అల్పాహారాలు గాని భోజన సదుపాయాలు గాని స్నాక్స్ కానీ ఇవ్వడం లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. గురుకులాల పాఠశాలల ప్రిన్సిపల్ సిబ్బంది తో కాంట్రాక్టర్లకు ముక్కై నేను చాట్ ప్రకారం ఏ మేరకు సరిపోతుందో ఆకస్మిక తనిఖీలు చేసే నాథుడు లేకపోవడంతో గురుకుల సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ విడుతల వారిగా విధులు నిర్వహిస్తున్న వార్డల్ల చేతివాటంతో విద్యార్థులు నష్టపో తున్నారన్నారు. భువనగిరి గురుకుల పాఠశాలలో వివిధ కాంట్రాక్టర్లు పిల్లల కావలసిన సామాగ్రి విలువ సుమారు పది లక్షలు, అయితే మెనూ ప్రకారం 56 రకాల బస్సులను ఆయా కాంట్రాక్టర్ల సరఫరా చేయాల్సి ఉంటుంది. భువనగిరి గురుకుల పాఠశాలలో కిరానం,గ్రుడ్లు,సరుకులు అందజేస్తున్న కాంట్రాక్టర్లు గాదె శ్రీనివాస్, సంజీవ.కూరగాయలు అందజేస్తున్న రామకృష్ణ, చికెన్, మటన్ సరఫరా చేస్తున్న చిందం సత్తయ్య పాలు సరఫరా చేస్తున్న విజయ మిల్క్ గ్యాస్ సిలిండర్ సప్లై చేస్తున్న శ్రవణ్ మంట గదిలో మనుషులను ఎవరు నియమించు కుంటున్న కాంట్రాక్టర్లను ఉన్నత అధికారులు పిలిపించి సమగ్ర విచారణ జరిపితే చోటు చేసుకున్న భారీ అవినీతి కుంభకోణం వెలుగు చూస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.